కథ

# ఎదురు దెబ్బ

## మా ఆవిడకు నేను చేసే చాలా పనులు నచ్చవు.

ధర్మపత్ని అంటే నాకు ఆరోప్రాణం. అయినా నేను కొనితెచ్చే వస్తువేదీ ఆమెకు ఒకపట్టాన నచ్చదు. వంకలుపెట్టి దెప్పుతూ, సణుగుతూ వుంటుంది.

అప్పుడెప్పుడో ఉమ్మడి ఆస్తి పంపకాల్లో బాగాపండే మాగాణి నా తమ్ముడి భాగానికి వదిలినప్పుడు, మా ఆవిడ దృష్టిలో నేనొక దద్దమ్మను, చవటను అయ్యాను. అప్పుడు మా ఆవిడకు నాపై అంకురించిన ఈ చులకన భావాలు క్రమేణా నా అసమర్థత, చేతకానితనంగా ఆమెలో స్థిర అభిప్రాయాలుగా నిలిచిపోయాయి (దీన్ని నా మంచితనంగా నన్ను నేను సమర్థించుకుంటాను). ఆ తరువాత ఉత్తరం వైపు ఖాళీస్థలం ఉన్న మండువా లోగిలి ఇల్లు నా చెల్లెలికి కట్నం కింద ఇచ్చినపుడు నేనెందుకూ పనికిరానివాడనని, బతకనేర్చినవాడ్ని ఎంతమాత్రం కాదన్న మరో అభిప్రాయం ఆమె మనసులో పచ్చబొట్టు వేసినట్లు స్థిరపడిపోయింది.

నాకు లోకజ్ఞానం అసలు లేదని, లౌక్యం తెలీదని తను బాగా ఇష్టపడే అమ్మలక్కల వద్ద బల్లగుద్ది చెబుతుంది (వాళ్లు ముఖస్తుతికి ఇష్టపడుతున్నట్లు నటిస్తున్నారని, మా ఆవిడంటే ఆ అమ్మలక్కలకు ఎంతమాత్రం ఇష్టంలేదని మా ఆవిడ తెలుసుకునేందుకు ఆమెకు ఈ జన్మ సరిపోకపోవచ్చు). సోషియాలజీ చదివిన సంఘజీవిని గనుక ఆమె మాటలు వినీవిననట్టు సర్దుకుపోతున్నాను.

పెళ్లయిన కొత్తలో ఆమె సణుగుడికి కోపం, విసుగు వచ్చేవి. తరువాత వేమనగారి 'తినగ తినగ వేము..' సూక్తిలాగ అవి తీయగా మారకపోయినా నాలోనే వాటిని సహించేశక్తి పెరిగిపోయింది.

లేతగా నవనవలాడుతూ మెరిసిపోయే కూరగాయలు నేను తెస్తే, అవి ఆమె దృష్టిలో పుచ్చువి, ముదిరిపోయినవి, ఎండినవి, కుళ్లినవి, తూకం తక్కువవి అవుతాయి.

ఇరుగు పొరుగు అన్నయ్యలు తెచ్చినవి (తోడబుట్టినవాళ్లు ఇందుకు మినహాయింపు). అద్భుతంగా వున్నాయంటూ మెచ్చుకుంటూ మాటల పిడుగుల వర్షం కురిపిస్తుంది.

కేవలం నేను కూరగాయలు తెచ్చినరోజు కూడా గతంలో నేను చేసిన ఘనకార్యాలను గుర్తుతెచ్చుకుని మరీ మాటల తూటాలు విసురుతుంది.

ఆరోజు ఉదయాన్నే మార్కెట్‌కి వెళ్లి కూరగాయలు తెచ్చాను.

హాల్లో సంచి కింద దించి కుర్చీలో కూర్చున్నాను.

మా ఆవిడ సంచిలోని సామాను బయటపెట్టి-

''ఇంతలా పండిన టమోటాలు తెచ్చి తగలేస్తే ఎన్నాళ్లు నిల్వ వుండి చస్తాయని?''

''ఇవి అరటికాయలా? పిందెలా? ఇలాంటి కాయలు మోసుకొస్తే ఈరోజు కూర నా తలకాయ పెట్టి వండనా?''

''కిరాణాకొట్టువాడు వెచ్చాలు ఏవి ఇస్తే అవి తగుదునమ్మా అంటూ మోసుకురావడమేనా? మొన్ననే కళ్లజోడు మార్చారు. కళ్లు పెట్టి చూసుకోవడం తెలీదా?''

ఆరోజు ఆమెకు చీర కొనడానికి వాయిదా వేసి కళ్లజోడు కొత్తది కొనుక్కున్నాను. కనుక ఆ సంఘటన మా పెళ్లిరోజు, ఆమె పుట్టిన రోజులాగే చిరస్థాయిగా ఆమె మదిలో నిలిచిపోతుంది.

''మొన్నటికి మొన్న మన బడుద్ధాయిలకు రెండు జేబురుమాళ్లు తెమ్మంటే పదిరూపాయలు షాపువాడి ముఖాన కొట్టి తగలేశారు! అలాంటివే సావిత్రమ్మ వదిన ఏడు రూపాయలకే తెచ్చియేడ్చింది! నేనా ఈ మాయదారి కీళ్లనొప్పులతో మార్కెట్‌కి అఘోరించలేను. ఈ పిల్లలా త్వరగా ఎదిగి నా చేతికందరు. తగలడరు! మీతో ఎన్నాళ్లిలా వేగి చావాలని రాసి పెట్టాడో ఆ భగవంతుడు!'' అంటూ ముక్కుచీది, కొంగుతో కళ్లు ఒత్తుకుని కూరగాయల సంచి వంటింట్లోకి ఈడ్చుకుపోయింది.

★ ★ ★

ఆరోజు ఆఫీస్ నుంచి ఇంటికొచ్చేటప్పటికి ఇంటి వాతావరణంలో మార్పు కనిపించింది. పిల్లలిద్దరూ ఇల్లు పీకి పందిరేసే ప్రయత్నంలో వున్నారు. అంటే అర్ధాంగి ఇంట్లో లేదన్నమాట.

''అమ్మేదిరా?'' అడిగాను.

''మేడమీది అంటీ వాళ్లింట్లో వుంది!'' తమ ప్రయత్నానికి నారాక భంగం కలిగించినందుకు చిరాకుపడుతూ, తండ్రిని కాబట్టి భయం నటిస్తూ ఇద్దరూ ముక్తకంఠంతో బదులిచ్చారు.

మేడమీది పోర్షన్‌లోనా! కీళ్లనొప్పులు ఇంత సడన్‌గా ఎందుకు తగ్గిపోయామో తెలుసుకోవాలనిపించింది. పై పోర్షన్ వైపు నడిచాను. వాళ్లింట్లో ఏదో పండుగ జరుగుతున్నట్లుంది. హాల్లో ఆడవాళ్లంతా కిక్కిరిసి ఉన్నారు. వారిమధ్యకు పోవడం మర్యాదకాదని వెనుదిరగబోయాను. ఆడవాళ్ల చూపులముందు 'ఎక్స్‌రే'లు ఎందుకు పనికొస్తాయ్?

నేను మా ఆవిడ కంట్లోపడ్డాను. కళ్లతోనే పిలిచింది లోనికి రమ్మని. పండుగ కాదు అక్కడ జరుగుతున్నది 'వస్త్ర ప్రదర్శన!'

పై పోర్షన్‌లో ఉండే మలయాళీ ఆయన ఆఫీసు పనిమీద కలకత్తా వెళ్లి వాళ్లావిడకు చీర, కొడుక్కి టీషర్ట్, కూతురికి మిడ్డీలు, పంజాబీ డ్రస్సులు చాలా తక్కువ ధరకు తెచ్చాడుట. ఆయన భార్య వాళ్లింట్లో వస్త్ర ప్రదర్శన నిర్వహించింది. మా కాలనీలోని ఆడవాళ్లందరూ అక్కడున్నారు. అయిష్టంగా నేనూ వాటిని చూసి, మెచ్చుకుని ఇంట్లోకొచ్చాను.

మా ఆవిడ ఇంట్లోకి వస్తూనే నామీద విరుచుకుపడింది-


''పుట్టుకతో ఎవరూ గొప్పవాళ్లు కాదు! ఒకరిని చూసి ఒకరు నేర్చుకోవాలి. ఆఫీస్ పనిమీద మీరూ ఊళ్లేలుతుంటారు. నాకుగాని, పిల్లలకుగాని ఎప్పుడైనా ఒక్క రిబ్బనుముక్క తెచ్చారా? ఎంతసేపూ ఆఫీస్ పని సక్రమంగా చేసుకొచ్చానా లేదా అన్న ధ్యాసే తప్పితే. ఆ మలయాళీ ఆయన్ను చూడండి, కనీసం ఇకనైనా నేర్చుకోండి. ఇక్కడ వేలకు వేలు పోసినా అన్ని బట్టలు రావు. అన్నీ కలిపి వెయ్యిరూపాయల లోపేనట!...దేనికైనా రాసిపెట్టి ఉండాల్లెండి'' అంటూ కాళ్లూ, చేతులూ తిప్పుతూ విన్యాసాలు చేసింది. చివరకు కలకత్తా వెళ్లి రావడమంటే కాలిఫోర్నియా వెళ్లిరావడమంత కష్టమని తేల్చిపారేసింది.

ఆమె అథారిటీకి, వాగ్ధాటికి వణికిపోయాను. వారం రోజులు వా(చి)పోయాను.

★ ★ ★

రోజూ ఆఫీసుకెళుతున్నప్పుడు ఇరుగు పొరుగు ఆడాళ్లు నన్ను చూస్తున్న తీరులో నాకు తేడా కనిపిస్తోంది. నాపట్ల వారికి గౌరవభావం తగ్గినట్లు 'పాపం! ఎలా బతుకుతాడో!' అని జాలిగా చూస్తున్నట్లు ఇలా రోజుకొక కొత్త

భావం వాళ్లచూపుల్లో కనబడుతుంది! లోలోపల ఎంతో బాధగావున్నా మా ఆవిడ చూపులముందు ఇవోక్కా అనుకుంటూ పట్టించుకోవడం మానేశాను.



★ ★ ★

ఆరోజు ఆఫీస్‌లోకెళ్లి సీట్లో కూర్చోబోతుంటే-

''నీకోసం ఆఫీసరు ఇప్పటికే రెండుసార్లు ఫ్యూన్‌చేత కబురుపెట్టాడు'' అన్నాడు పక్కసీట్లో కొలీగ్.


మా ఇంట్లో మా ఆవిడకు తప్ప ఆఫీస్‌లో అందరికీ నేనంటే అపారమైన గౌరవం. ఆఫీస్ వర్క్ విషయంలో నా తెలివితేటలు, మచ్చలేని నా సి.సి.ఆర్ అందుకు కారణాలు.

అందుకే ఆఫీసర్ పిలుస్తున్నాడంటే మా ఆఫీస్‌లో కొందరిలాగా 'ఏం కొంప మునుగుతుందిరా బాబూ!' అంటూ నేనెప్పుడూ భయపడను. ఆఫీసర్ సైతం తెలివిగా తన అసమర్ధతను బయటపెట్టకుండా అతను చేయాల్సిన పనులు నాచేత చేయించుకున్న రోజులున్నాయి.

సీట్లో కూర్చోకుండానే తిన్నగా ఆఫీసర్ కేబిన్‌లోకి నడిచాను.

''గుడ్ మార్నింగ్ సర్!'' అంటూ విష్ చేశాను.

''రావోయ్ మూర్తి! నీకోసమే చూస్తున్నాను. ఒక ముఖ్యమైన పని చేసిపెట్టాలోయ్!'' అన్నారు టేబుల్ సొరుగులోంచి నాలుగైదు ఫైళ్లు తీస్తూ.



అటువంటి ప్రశ్నలకు నా నుండి మౌనమే సమాధానం సంపూర్ణ అంగీకారంలా.

''ఈ ఫైల్స్ తీసుకుని నువ్వు అర్జంటుగా కలకత్తా వెళ్లి మన పి.ఇ.గార్కి విషయం వివరించి సంతకాలు చేయించుకు రావాలోయ్!'' అన్నారు.

'వెదుకుతున్న తీగె కాలికి తగలడం,' 'రోగి కోరిందే డాక్టర్ ఇవ్వడం..' వంటి ఉదాహరణలు వరుసగా గుర్తుకొచ్చేశాయి నాకు.

నా ప్రతిభ వీరలెవెల్లో అటు ఇంట్లోను, ఇటు ఆఫీస్‌లోనూ ప్రదర్శించే చక్కటి అవకాశం దొరికిందనుకున్నాను.

★ ★ ★

ఆఫీస్ పని ముగిసిన తరువాత కలకత్తాలోని 'ధర్మతల సెంటర్లో' వచ్చీరాని బెంగాలీ భాషలో వాళ్లు చెప్పిన ధరకు సగానికి బేరమాడి, షాపువాళ్లను బ్రతిమాలి మా ఆవిడకు ఒక చీర, బాబుకి టీషర్ట్, పాపకు పంజాబీ డ్రస్సులతోపాటు అందరికీ ఉపయోగపడే ఒక టర్కిష్ టవల్ కొన్నాను. నాకోసం బట్టలు కొనుక్కోవాలంటే మా ఆవిడ అనుమతి కావాలి కనుక ఏం కొనుక్కోలేదు.

ఇంటికొచ్చి నేను కొన్నవాటి ధర మళ్లీ సగానికి తగ్గించి చెప్పాను. అన్ని బట్టలు కొన్నందుకు టవల్ 'ఫ్రీగిఫ్ట్'గా వచ్చిందన్నాను.

శ్రీమతి ముందు కాలరెగరేసి ఆఫీసుకెళ్లిపోయాను.

సాయంత్రం నేను ఆఫీస్ నుండి ఇంటికొచ్చేటప్పటికి మా ఇంట్లో మహిళామండలి సమావేశం జరుగుతోంది. నా శ్రీమతి కీళ్లనొప్పులు ఎక్కువై రాగాలు తీసి అందర్నీ రప్పించలేదుకదా అని అనుమానపడుతూ లోపలికెళ్లాను.

లోపలి వాతావరణం నేను ఊహించినదానికి భిన్నంగా వుంది. గతంలో మలయాళీ ఆయన ఇంట్లో జరిగిన 'వస్త్ర ప్రదర్శన' మా ఇంట్లో జరుగుతోంది. ఆ సమావేశంలో మా ఆవిడ 'బట్టలు కొనుగోలు' అన్న విషయం మీద నాకున్న తెలివితేటల్ని ప్రసంగరూపంలో ప్రశంసిస్తూ అందరికీ వివరిస్తోంది.

ఆ దృశ్యం నాకు కన్నుల పండువగాను, ప్రసంగపాఠం వీనులవిందుగాను అనిపించి అందర్నీ తప్పించుకుని హాల్లోకి నడిచాను.

నా శ్రీమతి వాళ్లముందు నన్నొక చిన్నసైజు హీరోని చేసేసింది.

'నేను నివురుగప్పిన నిప్పునట! హనుమంతుడిలా నాబలం, తెలివితేటలు, అవసరమొస్తే తప్ప నాకు తెలియవట. మలయాళీ ఆయన కంటే చవగ్గా బట్టలుకొనే తెగల తెలివితేటలు, నైపుణ్యమూ, ఆమె శిక్షణలోనే నాకు అలవడ్డాయట. శిలనైన నన్ను శిల్పంగా మలచేందుకు ఆమెకు ఇన్నేళ్లు పట్టిందట..''

ప్రసంగం కొనసాగుతోంది.

ఆడాళ్లకు కోపమొచ్చినా, ఆనందమొచ్చినా వాళ్లు స్పందించే తీరు మగవాళ్లకు నష్టాన్ని, కష్టాలనే తెస్తుంది. రోజూలా ఆఫీస్ నుంచి రాగానే నాకు అందాల్సిన వేడి వేడి టిఫినూ, కాఫీ నాకు అందలేదు.

జనవరి ఫస్టన ఫ్రెండ్‌తో పార్టీ చేసుకుందామని ఆమెకు తెలియకుండా దాచుకున్న అయిదువందల రూపాయలు బట్టల కొనుగోలులో నష్టపోతే పోయాయనుగాక, మా ఆవిడముందు ధీరుడ్ని, మా కాలనీవాసుల ముందు వీరుడ్ని అయ్యాను. భార్య పొగడ్తల్లో లభించిన ఆనందంలో అవన్నీ మరచిపోయాను.

★ ★ ★

ఇంట్లో అర్ధాంగి, కాలనీవాసులతో పాటు మా

ఎం. మస్తాన్‌రెడ్డి

# వింత వింత గ్రీటింగ్ కార్డులు

కొత్త సంవత్సరం వస్తుందంటే అందరిలో నూతనోత్సాహం వెల్లివిరుస్తుంది! ఒకరికొకరు అభినందనలు చెప్పుకుంటారు. ఆ అభినందనలను అందంగా చెప్పడానికి, అందుకున్నవారికి ఆనందం కలగడానికి గ్రీటింగ్‌కార్డులు పురివిప్పిన మయూరాలే అవుతాయి. శుభాకాంక్షలను అందించే ఈ గ్రీటింగ్ కార్డులకు ఎంతో చరిత్ర ఉంది.

అభినందనల పూర్వాపరాలను పరిశీలిస్తే ఇవి ఆరవ శతాబ్దం నుంచి అమలులో ఉన్నట్టు తెలుస్తోంది. ప్రపంచంలోని ఏడు వింతలలో ఒకటైన ఈజిప్టు పిరమిడ్లలో శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సరం సందర్భంగా సమర్పించిన కానుకలు కూడా ఉన్నాయి. అనేక శతాబ్దాలుగా చైనీయులు నూతన సంవత్సర శుభాకాంక్షలను, అభినందన సందేశాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకునేవారు. రోమన్లు తమ అభినందన సందేశాలను బంగారు ఫలకాలపైన అందజేసేవారట! ఆరోజులలో అభినందన సందేశాలు పంపించటానికి రాగి నాణాలు, టెర్రాకోట (అనగా మట్టితో కళాత్మకంగా చేసిన వస్తువులు) మరియు నూనె దీపాలను ఉపయోగించేవారు.

కాలక్రమంలో నెమ్మదిగా అమెరికన్లు, ఇంగ్లీషు ప్రజలు తమతమ చేతిరాతతో కాగితాలపై అభినందన సందేశాలను పంపించటం ప్రారంభమైంది.

17వ శతాబ్దం ఆరంభంలో వార్తాపత్రికలు తమ పాఠకులకు కవితారూపంలో అభినందనలు, శుభాకాంక్షలు అందజేయటం ప్రారంభించాయి.

మొట్టమొదటి గ్రీటింగ్ కార్డును పంపినవాడు డబ్ల్యు.ఇ.డాబ్సన్. అతను దాన్ని తన ప్రాణస్నేహితుడైన ఒక వ్యక్తికి పంపాడు. స్నేహితుడికి సర్వశుభాలు సమకూరాలని ఆ కార్డులో వ్రాశాడు. ఇది 18వ శతాబ్దపు తొలిరోజుల్లో జరిగింది. 1843లో మొట్టమొదటిసారిగా క్రిస్మస్ గ్రీటింగ్ కార్డులు ఇంగ్లండ్‌లో దర్శనమిచ్చాయి. 16 సంవత్సరాల బాలుడు విలియమ్ మొదటిసారిగా డిజైన్ చేసిన క్రిస్మస్, న్యూ ఇయర్ గ్రీటింగ్ కార్డు బ్రిటీష్ మ్యూజియంలో భద్రపరచబడింది.

1846వ సంవత్సరంలో జాన్ కాల్ కౌట్ అనే ఆసామి తొలిసారిగా నూతన సంవత్సర శుభాకాంక్షలను అందంగా డిజైన్ చేసి, కడుసుందరంగా ముద్రించాడు. జె.సి.ఆర్.ప్లే అనే యువకుడు మొదటిసారిగా క్రిస్మస్, కొత్త సంవత్సరం గ్రీటింగ్ కార్డులను రెంటినీ కలిపి ముద్రించాడు. 1908లో కృతజ్ఞతా సందేశాలు ప్రారంభమయ్యాయి. 1920వ సంవత్సరం నుండే గ్రీటింగ్ కార్డుల వెల్లువ ప్రారంభమైంది. ప్రతి సంధర్భానికి, సన్నివేశానికి తగినట్లుగా గ్రీటింగ్ కార్డుల రూపకల్పన ప్రారంభమైంది.

జర్మనీలోని ఒక ప్రముఖ పారిశ్రామికవేత్తకు గ్రీటింగ్ కార్డులంటే ఎంతో ఇష్టం. ఆయన వీటికోసం ఎంతో పెద్ద మొత్తాలను వెచ్చించేవాడు. మిత్రులకు తన నూతన సంవత్సర అభినందనలను ఖరీదైన ఆయిల్ పెయింటింగ్‌లపై పంపేవాడు. ఒకసారి ఆ పారిశ్రామికవేత్త ఓ పెయింటింగ్‌ను కొని తన పరిచయస్తునికి పంపాడు శుభాకాంక్షలతో. బెత్లెహామ్‌లోని క్రీస్తు కుటుంబానికి సంబంధించిన చిత్రమిది. కొన్ని సంవత్సరాలు గడిచిన తరువాత ఆ అద్భుతమైన రంగుల చిత్రం రెంబ్రాంట్ చిత్రించినదని ఆ పారిశ్రామికవేత్త తెలుసుకున్నాడు. అటువంటి అపూర్వ కళాఖండం తన వద్దనే ఉండాలని భావించిన అతను, తాను పంపిన చిత్రాన్ని తిరిగి తనకు అందచెయ్యమని పరిచయస్తుణ్ణి కోరాడు. అందుకు అతను నిరాకరించాడు. పారిశ్రామికవేత్త కోర్టుకెక్కాడు. ఆ చిత్రాన్ని తనకు ఇప్పించవలసిందిగా కోర్టువారిని కోరాడు. రెంబ్రాంట్ రూపకల్పన చేసిన ఆ కళాఖండం కోసం ఆ ఇరువురూ 12 సంవత్సరాలపాటు కోర్టుచుట్టూ తిరిగారు. చివరికి పారిశ్రామికవేత్తగారికే ఆ చిత్రం లభించింది. అయితే ప్లీడరు ఫీజు క్రింద, కోర్టు ఖర్చుల క్రింద ఆయనగారికి సుమారు 2లక్షల రూపాయలు ఖర్చయింది.

అమెరికాలోని ఒక చిత్రకారుడు 'మేరీ క్రిస్టమస్' పేరిట ఒక గ్రీటింగ్ కార్డును అందంగా రూపొందించాడు. అది జనాన్ని ఎంతగానో ఆకర్షించింది. ఎగబడి కొన్నారు. రకరకాల భూతాలు, దెయ్యాలు, పక్షులు, ప్రకృతి దృశ్యాలతో ఉన్న చిత్రాలు కూడా బాగా అమ్ముడయ్యాయి. రెమిడ్జ్ అనే చిత్రకారుడు 'డ్రాప్ డెడ్' పేరుతో ఓ గ్రీటింగ్ కార్డును ముద్రించి అమ్మకానికి పెట్టాడు. దాంతో అతని దశ తిరిగింది. పది లక్షల కార్డులు వేడివేడిగా అమ్ముడుపోయాయి. ఆ కార్డు పుణ్యమా అంటూ ఆ చిత్రకారుడు ఓ ఇల్లు, ఓ కారు కొనుక్కున్నాడు.

-బి.పి.ఆర్

ఆఫీసరూ నా సమర్ధతను మెచ్చుకున్నాడు. సి.ఇ ఓ పట్టాన సంతకాలు పెట్టేమనిషి కాదు. అవకాశముంటే అడుగడుగునా అభ్యంతరం లేవదీసే మనస్తత్వం. అటువంటి వ్యక్తిచేత సంతకాలు పెట్టించి ఫైళ్లు తెచ్చే సమర్ధత నాకొక్కడికే వుందని ఆఫీస్‌లో పొగిడేశారు మా బాస్.

పదిరోజుల్లో మళ్లీ కలకత్తా ప్రయాణం పడింది. ఈసారి కాసిన్ని ఎక్కువ ఫైళ్లు నా చేతిలో పెట్టి ఎలాగైనా సి.ఇ దగ్గర పనిచేయించుకుని రమ్మన్నారు బాస్.

ఆరోజు హౌరామెయిల్‌లో ప్రయాణానికి సిద్ధమౌతున్న నా దగ్గరకు చిలిపి చూపులతో, చిరునవ్వులతో వచ్చింది శ్రీమతి. ఆవె రో నాపట్ల అంత ప్రేమ అంతకుముందెప్పుడూ నేను చూడలేదు.

ప్రయాణంలో రాత్రి భోజనానికి పార్శిల్‌తోపాటు ఒక వెయ్యి రూపాయలు నా చేతిలో పెట్టింది.

''ఎందుకూ? పిల్లలకూ నీకు బట్టలు కొనడానికి నాదగ్గర డబ్బులున్నాయి'' అన్నాను.

మొహం మీద చిరునవ్వు చెరగకుండా అలాగే నిలిపి ఒకచిన్న లిస్టు నా చేతికి ఇచ్చింది.

''ఇదేమిటి?'' అన్నాను.

'చూడండి! మీకే తెలుస్తుంది!' అన్నట్లు నవ్వుతూ చూసింది.

చిరునవ్వు అంతసేపు సాగదీస్తే అది చిరునవ్వు కాకుండా పోతుందని అపుడు మా ఆవిడకు చెప్పే స్థితిలో లేను.

చీటీ విప్పి అందులోకి చూశాను.

నేను తెచ్చిన ధరకే మా కాలనీలో కొందరికి బట్టలు తేవాలి (మా ఆవిడంటే ఇష్టపడే అమ్మలక్కలకు) అలా నేను తెస్తే నాకు వందరూపాయల కమీషన్. ఆ వందకు మరో యాభై రూపాయలు కలిపి తనకో మంచి బెంగాలీ కాటన్ చీర తేవాలిట.

చీటీలో సారాంశం అది!..గతంలో టవల్ ఫ్రీ గిఫ్ట్‌గా వచ్చిన విషయం తను తెలివిగా ఎవరితోనూ అనలేదట. అంచేత ఈసారి ఫ్రీగిఫ్ట్‌గా వచ్చే టవల్స్ అన్నీ తనకే వుండిపోతాయంది గునుస్తూ.

పూలు ముళ్లు అవుతాయని..తాడే పామై కరుస్తుందని..ఆనందం వెంటే విషాదం వుంటుందని..ఇంకా ఏవేవో నాకు గుర్తొస్తున్నాయి.

ఇరుగు పొరుగు ఆడవాళ్ల ముందు ఉత్తర కుమారుడిలా విజృంభించినందుకు వేయిరూపాయలకు పైనే తిరుక్షవరం అయ్యేట్టుంది అనుకుంటూ ట్రెయిన్ టైమ్‌కు గంటముందే ఇంట్లోంచి బయల్దేరాను.

రైల్వేస్టేషన్‌కు కాదు, కాబూలీవాలా దగ్గరకు!

★ ★ ★

ఆఫీసు పని, అర్ధాంగి అప్పజెప్పిన పనులు సక్రమంగానే ముగించుకొచ్చాను కలకత్తా నుంచి. ఇక ముందు చచ్చినా, లేదా ట్రాన్స్‌ఫర్ చేసి చంపేసినా కలకత్తా మాత్రం వెళ్లనని మా ఆఫీసర్‌కు ఖచ్చితంగా చెప్పేశాను.

ఇప్పటికీ కలకత్తా పేరు తలచుకుంటే చాలు కాళికాదేవితోపాటు, కాబూలీవాలా, నెలనెలా వడ్డీతోసహా మా ఆవిడకు చెప్పకుండా నేను తీర్చిన అప్పు గుర్తుకొస్తాయి! ఆరోజు నాకు నిద్రాహారాలు కరువౌతాయి. ★